చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

### శ్రీబాలత్రిపురసుందరిదేవిగా

## శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 22:**
కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం నందు సోమవారం నాడు మొదటి రోజు దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీబాలత్రిపుర సుందరి దేవి పూజా కార్యక్రమం అతి వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన దాతలు కీర్తి ప్రతాప్, రెస్కో చైర్మన్, భక్తాదులకు కృతజ్ఞతలు ఇట్లు చైర్మన్ బిఎంకె రవిచంద్ర రవి, బోర్డు సభ్యులు, టిడిపి నాయకులు, కూటమి కుటుంబ సభ్యులు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌లో ప్రజలకు మధ్యాహ్నం భోజనం వడ్డించిన టిడిపి నాయకులు



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 22:**
కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం అన్న క్యాంటీన్ ద్వారా మూడు పూట్ల భోజనం కల్పిస్తున్న సందర్భంగా సోమవారం రెస్కో డైరెక్టర్ శివ ఆధ్వర్యంలో కుప్పం ప్రజలకు ఉచితంగా మధ్యాహ్నం భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కుప్పం మున్సిపల్ అధ్యక్షుడు వెంకటేష్, కడా డైరెక్టర్ రాజకుమార్, రాష్ట్ర వన్యకుల క్షత్రియ డైరెక్టర్ వేణు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు చారిత్రక నిర్ణయం - తులసీ నాథ్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 22:**
కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం చారిత్రక నిర్ణయం అని బిజెపి కుప్పం ఇంచార్జ్, రెస్కో డైరెక్టర్ తులసి నాథ్ పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో సోమవారం కుప్పంలో కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు. కుప్పం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పెద్ద ఎత్తున బాణా సంచా పేలుస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఫ్లెక్సీలకు కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టిడిపి ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారామ్, రెస్కో చైర్మన్ ప్రతాప్, జనసేన కుప్పం ఇంచార్జ్ నరేష్, కడ అడ్వైజరీ బోర్డు సభ్యుడు రాజ్ కుమార్, కాణిపాకం వెంకటేష్ డైరెక్టర్ అమీరు ఉదయ్ కుమార్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు, ఏఎంసి డైరెక్టర్ వడివేలు జనార్ధన్ రెడ్డి మండల కన్వీనర్ వడివేలు రామచంద్రుడు మండల ప్రధాన కార్యదర్శి ఇంద్రకుమార్ శ్రీధర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

### ద్రవిడ విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 22:**
కుప్పంనియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రవిడ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ ఎస్ సెల్ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పలుఅంశాలపై నిర్వహించింది. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టరు హరికృష్ణ ఆధ్వర్యంలో టెర్రస్ గార్డెనింగ్, మల్టిపుల్ క్రాపింగ్ అను అంశాలపై విద్యార్థులకుఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయ వార్థిని, అధ్యాపక బృందం విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు రైతుల వ్యవసాయం పై ఇన్పుట్ పెట్టుబడిని తగ్గించుకోవడానికి గలప్రత్యా మ్నాయ మార్గాలను ఆలోచిం చవలసిందిగా కోరారు. డాక్టర్ శోభ,డాక్టర్ శైలమ్మ,డాక్టర్ శ్రీనివాసులు, సేంద్రీయ ఎరువు తయారీ పై వర్క్ షాప్ ను నిర్వహించి ప్రతివిద్యార్థి తమ ఇంటివద్దసేంద్రీయఎరువు తయారీని చేపట్టాలని కోరారు. బయో టెక్నాలజీ హెడ్ డాక్టర్ మస్తాన్ వివిధ రకాల సేంద్రీయ ఎరువులతయారీపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. పరిశోధక విద్యార్థి బాలాజీ మల్టిపుల్ క్రాపింగ్ పై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమా నికి సహాయ సహకారాలు అందించిన విశ్వవిద్యాలయ యాజమాన్యానికి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ యశోద ధన్యవాదాలు తెలిపారు.

## ప్రత్యేక అలంకారంలో శ్రీబాలత్రిపురసుందరి దేవి

**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 22:**
ప్రత్యేకఅలంకారంలో శ్రీబాలత్రిపుర సుందరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలు మొదటి రోజు శరన్నవ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిం చారు. ఆలయంలో ఉదయం స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహామంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రామ చంద్ర రావు పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. దసరామహోత్సవం గురించి భక్తులకు వివరించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

### కుటుంబం ఆరోగ్యంగా ఉంటే

## సమాజం సుభిక్షంగా ఉంటుంది



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 22:**
కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని వైద్య అధికారి డాక్టర్ పి. యల్లయ్య, డాక్టర్ వి.రమ్యశ్రీ అన్నారు. పులిచెర్ల మండలం యల్లంకి వారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొమ్మిరెడ్డిగారిపల్లి గ్రామంలో మహిళల ఆరోగ్య సురక్షిత భవిష్యత్తు కోసం “స్వాస్తి నారి స్వశక్తి పరివార్” కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ గ్రామంలోని మహిళలకు వైద్యులు, ఆరోగ్య అధికారులు, గ్రామ కమిటీ సభ్యులు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యవంతమైన మహిళల ద్వారానే కుటుంబం, సమాజం బలపడుతుందని అన్నారు. మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, కేన్సర్, సీకల్ సెల్ పరీక్షలు, క్షయ వ్యాధి నిర్మూలన, చైల్డ్ ఇమ్మునైజేషన్, కుటుంబ నియంత్రణ పద్దతులు, పి ఎం జెఏవై మొదలగు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యం పై ప్రత్యేక వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా “ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం సుభిక్షమైన సమాజం” అనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు చెంగల్రాయ నాయుడు, ధనంజయ నాయుడు,సర్పంచ్, సుజాత, పంచాయితీ కార్యదర్శి రమేష్ బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు,ఆరోగ్య అధికా రులు, వైద్య సిబ్బంది జి.రామచంద్రయ్య, యస్.శారదమ్మ, మునీశ్వరి, శోభవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో విరుపాక్షమ్మ అమ్మవారు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 22:**
దసరామహోత్సవం మొదటిరోజు సందర్భంగా అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో ఉదయం అమ్మవారిని సుగందాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహామంగళహారతి గావించి తీర్థప్రసాదాలు అందిచారు. ఆలయప్రధాన అర్చకులు మంజునాథ శర్మ పూజాకార్యక్ర మాలు నిర్వహించారు. ఉభయదారులుగా మువ్వల నరసింహులు శెట్టి, మధుర వాణి దంపతులు అమ్మవారికి ప్రత్యేకలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## వనదుర్గాపురం క్వారీ అన్ని అనుమతులతోనే నడుస్తున్నది

### తాసిల్దార్ అరుణ కుమారి



**పాలసముద్రం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 22:**
పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీలో క్వారీ అన్ని అనుమతుల తోనే నడుస్తున్నది అని పాలసముద్రం మండల తాసిల్దార్ అరుణకుమారి అన్నారు. సోమవారం పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని సిపిఐ నాయకులు పంచాయతీలో గ్రామస్తులు కొంతమంది, టీడీపీ నాయకులు సిపిఐ జండాలు పట్టుకొని మట్టిని తరలించే చోటుకి క్వారీ పనులు ఆపాలి అంటూనినాదాలు చేస్తూ వెళ్లారు, ఈ సంఘటన తెలుసుకున్న పాల సముద్రంమండల తాసిల్దార్ అరుణకుమారి వనదుర్గాపురం పంచాయతీకి చేరుకుని సిపిఐ నాయకులు గ్రామస్తులతో మాట్లాడారు, ఇక్కడ కేజే కుమార్ అనే వ్యక్తికి సుమారు 5 హెక్టార్లు మట్టిని తరలించుకోవడానికి ప్రభుత్వం అనుమతి పొంది ఉన్నారు. ఇక్కడ అక్రమంగా ఏమి జరగలేదు అని సిపిఐ నాయకులకు గ్రామస్తులకు తెలిపారు. అలాగే మీరు ఏదైనా అర్జీ రూపంలో ఇవ్వదల్సి ఉంటే ఇవ్వండి వాటి ప్రకారం జిల్లా మైనింగ్ అధికారులకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తాసిల్దార్ అరుణకుమారి తెలపడంతో అక్కడ వచ్చిన వారందరూ వెనుతిరిగారు.

### గురవరాజుపల్లి సచివాలయంలో

## ఘనంగా ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 22 :**
రేణిగుంట మండలం గురవరాజు పల్లి సచివాలయంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసంలో భాగంగా సోమవారం పౌష్టికాహార ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్17 నుంచి అక్టోబర్ 16 వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడిపిఓ కె.కృష్ణవేణి మాట్లాడుతూ మనకు సులభంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, చిరు ధాన్యాలు, కోడిగుడ్లు, పాలు లాంటి ఆహారపదార్థాలు మహిళలు, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు తినడం వలన రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. ప్రతి గ్రామం ‘రక్తహీనత రహిత గ్రామం’గా మారాలంటే అందరూ ఈ అలవాట్లను పాటించాలి” అని పేర్కొన్నారు. అంగన్వాడీ సూపర్వైజర్ హేమావతి మాట్లాడుతూ...“బరువు తక్కువగా ఉన్న పిల్లలనుగుర్తించి గృహసందర్శనలుచేస్తూ తల్లిదండ్రులకు పౌష్టికాహారం ప్రాముఖ్య తపై అవగాహన కల్పించాలి. పిల్లల బరువు పెరగని పక్షంలో వారిని తిరుపతిలోని ఎన్ఆర్సీకి రిఫర్ చేయాలి” అని వివరించారు. ప్రగతి స్వచ్ఛంద సేవాసంస్థ రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లా డుతూ “లింగవివక్ష చూపకూడదు,అబ్బాయి. అమ్మాయిఅన్న తేడా లేకుండా సమానత్వం పాటించాలి. అలాగే గర్భిణీలు, బాలింతల ఆరోగ్య రక్షణ కోసం అందరం మొక్కలు నాటడం లో భాగస్వాములం కావాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, ప్రగతి సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రభావతి, ధారిణి, పవిత్ర, సురేష్ తదితరులు సహకరించారు.

## రేణిగుంటలో కుక్కల బీభత్సం

### ఆరుగురు చిన్నారులకు గాయాలు



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 22 :**
రేణిగుంట మండలం పాంచాలినగర్‌లో సోమవారం వీధి కుక్కలు బీభత్సం సృష్టించాయి. ఒక్క రోజులోనే ఆరుగురు చిన్నారులను కరిచి గాయపరిచిన ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. కుక్క కాటు వలన గాయ పడిన వారిలో మోహిత్ (9), దిలీప్ (3) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, తమ పిల్లలను కాపాడాలని అధికారులను కోరారు. ఈ నేపథ్యంలో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు రేణిగుంట పంచాయతీ కార్యాలయంవద్ద నిరసనధర్నాచేపట్టారు. వీధి కుక్కల కారణంగా చిన్న పిల్లలతో పాటు వృద్ధులు కూడా రోడ్లపైకి రావడానికి భయపడుతున్నారని వారు తెలిపారు. తక్షణ చర్యలు తీసుకొని, వీధి కుక్కలను అనిమల్ కేర్ ద్వారా పట్టించి, తరలించాలని పంచాయతీ ఈఓ మాధవికి వారు వినతిపత్రం అందజేశారు. స్థానిక ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యత అధికారుల దేనని వారు స్పష్టం చేశారు. ఈ నిరసనలో ఎంపీటీసీ సభ్యురాలు ఎన్.రాజేశ్వరి, ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్,జన విజ్ఞాన వేదిక కార్యదర్శి కుప్పస్వామి, ఐద్వా మహిళా సంఘం మండల అధ్యక్షురాలు భారతి, కార్యదర్శి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

### అమర హాస్పిటల్‌లో ఘనంగా

## గౌరీనేని రమాదేవి జన్మదిన వేడుకలు



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 22 :**
అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరీనేని రమాదేవి 61వ పుట్టినరోజు వేడుకలు సోమవారం హాస్పిటల్ ఆవరణలో వైద్యులు, సిబ్బంది సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గౌరీనేని ప్రసాద్ దగ్గరుండి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామచంద్ర నాయుడు, గల్లా అరుణకుమారి హాజరై రమాదేవికి ఆశీస్సులు అందించారు. సీ ఈఓ భాగ్య లక్ష్మి, పిఆర్ఓ మునినాదం, వైద్యులు వరుణ్, శాలిని, రవికుమార్, అనుపమ, వెంకట శివకృష్ణ, మునికృష్ణ, విజయేంద్ర రెడ్డి, శివపార్వతి, దివ్య, షహీర్, సరస్వతి, సురేష్, శరత్, శ్రీధర్, విజయ్, హేమకుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్యులు, సహచరులు రమాదేవిని ఘనంగా సన్మానించి, పూల బొకేలు అందించి, సాలువాలు కప్పిపుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 22 :**
రేణిగుంటమండలం గురవరాజుపల్లి సచివాలయంలో సోమవారం స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ జుబేర్ అహ్మద్ మాట్లాడుతూ “క్యాన్సర్ లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించాం. తొలిదశలో గుర్తిస్తే చికిత్ససులభం” అన్నారు.పింక్ బస్సుద్వారా బిపి, షుగర్ పరీక్షలతోపాటు నోటిక్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ (మామోగ్రామ్), గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (పాప్ స్మియర్)పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వైద్యులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది, సర్పంచ్ షెహనాజ్ బి,స్థానిక నాయకులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మార్ట్ బియ్యం కార్డుల పంపిణీ



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 22:**
అన్నమయ్యజిల్లా పీలేరు పట్టణంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ పురం రామమూర్తి ఆధ్వర్యంలో స్మార్ట్ బియ్యంకార్డుల పంపిణీ జరిగింది. పట్టణంలోని శివాలయం వీధి బండ్లవంక ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మార్ట్ బియం కార్డుల ద్వారా పౌరులకు పారదర్శకంగా మరియు సులభతరంగా ధాన్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ ఆధునిక విధానంతో ప్రజలకు లబ్ధి తక్షణమే చేరుతుందని, నాణ్యమైన బియం అందజేయడ మే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి విజయకుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపల్లి బాబు రెడ్డి, అమరనాథ్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, జాఫర్, సౌకత్ అలీ, చాంద్ బాషా, నరేష్ కుమార్, రెడ్డి ముని, కాదర్ హుసేన్, షామియానా జయన్న, బోడుంపల్లి సూరి, రెడ్డి భాషా, సురేంద్ర రెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

